క్లుప్తంగా

అన్నసమారాధన



భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న రామ్‌జోగ్ తదితరులు

సీటీఆర్ఐ: స్థానిక 49వ డివిజన్ సింహాచల నగర్‌లోని చౌడేశ్వరి రామలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నసమారాధన జరిగింది. శివరాత్రిని పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నాయకుడు మాసా రామ్‌జోగ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం క్వారీలో లభించిన పురాతన శివలింగాన్ని పితాని వెంకటేశ్వర రావు సింహాచల నగర్ అనే ఈ ప్రాంతంలో ప్రతిష్ఠించి, శివాలయం కట్టించారన్నారు. పూజారిగా కూడా ఆయనే విధులను నిర్వహిస్తూ, తనతో పాటు తన కుటుంబ సభ్యులనూ ఈ గుడికే అంకితం చేశారని కొనియాడారు.

లేపాక్షిలో క్లియరెన్స్ సేల్స్‌పై డిస్కౌంట్

సీటీఆర్ఐ: లేపాక్షి ఎంపోరియంలో ఎంపిక చేయబడిన వస్తువులపై 10 శాతం నుంచి 40 శాతం వరకూ డిస్కౌంట్ ఇస్తున్నట్టు రాజమహేంద్రవరం శాఖ మేనేజర్ జి.మోనిక అన్నారు. స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని లేపాక్షి ఎంపోరియంలో వాణిజ్య సంవత్సరం ముగింపు సందర్భంగా ఎంపిక చేసిన హస్తకళ వస్తువులు, చేనేత వస్తువులపై డిస్కౌంట్ ప్రకటించారు. మోనిక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.విశ్వ, ఓఎస్‌డీ ఐవీ లక్ష్మీనాథ్ ఆదేశాల ప్రకారం మార్చి ఎండింగ్ క్లియరెన్స్ సేల్స్ ప్రారంభించామన్నారు. ఇవి ఈనెల 31వ తేదీ వరకూ ఉంటుందన్నారు. అలాగే లేపాక్షి ఎంపోరియంలో వివిధ రకాల హస్తకళ, చేనేత వస్తువులు అందుబాటులో ఉన్నాయని, వాటికి యథాతథంగా పదిశాతం డిస్కౌంట్ ఉంటుందన్నారు.

నియమావళిని పాటించాలి

రాజమహేంద్రవరం రూరల్: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా పాత్రికేయులు కచ్చితంగా పాటించాలని రాజమండ్రి రూరల్ సహాయ రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఐ.సాయిబాబా అన్నారు. ఎన్నికలలో రాజకీయ పార్టీలు, మీడియా పాత్రపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ నిర్వహించారు. ఎన్నికల సమాచారం ప్రజలకు చేర్చడంలో మీడియా కీలకమన్నారు

జిల్లా డ్రగ్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

కంబాలచెరువు: జిల్లా డ్రగ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాయపూడి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ వివరాలను ఆ అసోసియేషన్ మంగళవారం తెలిపింది. స్థానిక గౌతమీఘాట్‌లోని చాంబర్స్ ఆఫ్ కామర్స్ కల్యాణ మండపంలో జరిగిన ఎన్నికల్లో జిల్లాలోని 19 మండలాలకు చెందిన మందుల వర్తకులు పాల్గొన్నారు. సుమారు 1200 ఓట్లు పోల్ అవ్వగా, రాయపూడి శ్రీనివాస్ (ప్రవీణ్ శ్రీను) ప్యానెల్ విజయం సాధించింది. 2024 - 27 వరకూ రాయపూడి శ్రీనివాస్ అధ్యక్షుడిగా, పిండి గణపతి కార్యదర్శిగా, కొండేటి శ్రీనివాస్ కోశాధికారిగా ఎన్నికయ్యారు. సభ్యులుగా దుళ్ల బాబీ, కె.కరుణాకర్ గుప్త, వి.మణిరాజు, వి.రాజా నియమితులయ్యారు.

సాక్షి- సినిమా



శ్యామల :	భీమా
సూర్యమినీ :	సైతాన్
సూర్యప్యాలెస్ :	ఊరుపేరు భైరవకోన
స్వామి :	భీమా
శివజ్యోతి :	భీమా
అనుశ్రీ :	ప్రేమలు
రాజా :	భీమా
ఊర్వశి :	హనుమాన్
రంభ :	రికార్డ్ బ్రేక్, వృయ్‌లవ్ బ్యాడ్‌బాయ్స్
మేనక :	బాబు నెం.1బుల్‌షిట్‌గయ్, బుల్లెట్, అమెజాన్ కోబ్రా
అప్సర :	గామి
కుమారి :	గామి
నామవరం	
వీఎస్ మహల్ :	భీమా
ధవళేశ్వరం	
మురళీకృష్ణ :	గామి
కడియం	
వెంకటసూర్య :	భీమా

పేదలకు అండ.. సంక్షేమమే అజెండా

- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- వాడవాడలా సంబరాలు



పండ్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు



కోటగుమ్మం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న గూడూరి శ్రీనివాస్, చిత్రంలో నాయకులు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): పేదలకు అండగా, సంక్షేమమే అజెండాగా వైఎస్సార్ సీపీ నిలిచిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌరసంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. నగరపాలకసంస్థ పరిధిలోని 16వ డివిజన్ ఆదర్శ నగర్‌లో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మంత్రి వేణు ఎగుర వేశారు. అనంతరం మాట్లాడుతూ సవాళ్లనే సోపానాలుగా మలుచుకుని తిరుగులేని శక్తిగా వైఎస్సార్ సీపీ ఎదిగిందన్నారు. 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. 2019 ఎన్నికల్లో 50 శాతం ఓట్లతో 151 శాసన సభ, 22 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయన్నారు. పేదల భవిష్యత్తును మార్చడానికి వచ్చిన వైఎస్సార్ సీపీని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని తమ గుండెల్లో పదిలంగా నిలుపుకొన్న కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ, ఈడిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీను, చాపా రాజా, ఓదూరి రామకృష్ణ, కొదమల ప్రకాష్, రాంకీ పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్ సీపీ

రాజమహేంద్రవరం సిటీ: పేదల గుండె చప్పుడు వైఎస్సార్ సీపీ అని ఆ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నియోజక వర్గ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు అన్నారు. ఎంపీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీహరి, రామచంద్రరావు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ వైఎస్సార్ సీపీ అన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ శ్రేణులంతా సుశిక్షితులైన సైనికులు మాదిరిగా వైఎస్సార్ సీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేసి, విజయ భేరి మోగించాలని పిలుపు నిచ్చారు. సీఎం జగన్ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నక్కా శ్రీనగేష్, పాలిక శ్రీను, గుర్రం గౌతమ్, ఉమా, ఎం.అవినాష్, మహ్మద్ అక్రమ్ పాల్గొన్నారు.

తిరుగులేని శక్తిగా వైఎస్సార్ సీపీ

సవాళ్లను ఎదురీది, తిరుగులేని శక్తిగా వైఎస్సార్ సీపీ ఎదిగిందని రాజమహేంద్రవరం వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోటగుమ్మం వద్ద గల మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం రాష్ట్ర ప్రయోజనాల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగన్‌మోహన్‌రెడ్డి 2011 మార్చి 11న వైఎస్సార్ సీపీని ఏర్పాటు చేశారన్నారు. ప్రజల ఆశీసులతో 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లోనూ పార్టీ ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కాగా.. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించాలంటూ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కట్టిపోగు బసవరాజు ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ పాదయాత్ర చేపట్టారు. ఆయన మంగళవారం కోటగుమ్మం సెంటర్‌కు చేరుకోగానే గూడూరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. బసవరాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జగన్ సీఎం కావాలని ఆకాంక్షిస్తూ ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ పాదయాత్ర చేశానన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మళ్లీ చేపట్టానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుకుల, గాండ్ల కార్పొరేషన్ చైర్ పర్సన్ సంకిస భవానీ ప్రియ, తగరం సురేష్, కాలే చిన్ని, అడపా రాజు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న అడపా శ్రీహరి, రావిపాటి రామచంద్రరావు తదితరులు



కడియంలో మాట్లాడుతున్న గిరజాల రామకృష్ణ తులసి

హుకుంపేటలో..

రాజమహేంద్రవరం రూరల్: ప్రజల అవసరాలే తన ఎజెండా అని చెప్పిన ఏకైక నాయకుడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్మన్ ఆకుల వీర్రాజు అన్నారు. హుకుంపేటలోని ఆయన కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఎగురవేశారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఇలాంటి నాయకుడికి ప్రజలందరూ ఆశీసులు అందించి, వచ్చే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, జిల్లా ట్రేడ్ యూనియన్, దివ్యాంగుల సెల్ అధ్యక్షులు ముద్దాల అను, ముత్యాల పోసికుమార్, పార్టీ నాయకులు చీరా రాజు, కురుమళ్ల ఆంజనేయులు, శ్రీరంగం బాలరాజు, జాన్, నంబూరి రవి, కేదారనాథ్, బోడపాటి మూర్తి, మేడపాటి సద్గుణ రామారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, సాపిరెడ్డి కామేష్, కోటిపల్లి రవి పాల్గొన్నారు.

బొమ్మూరులో..

బొమ్మూరులోని వైఎస్సార్ సెంటర్‌లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యెనుముల త్యాగరాజు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల అను మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం ముద్దాల అను, మాజీ ఉప సర్పంచ్ దాకే శ్రీను, ఎం.సద్గుణ రామారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. శాటిలైట్ సిటీలో పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కడియం: పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీని వైఎస్ జగన్ స్థాపించారని ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ గిరజాల రామకృష్ణ తులసి అన్నారు. మంగళవారం కడియం దేవిగుడి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు) ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రామకృష్ణ తులసి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, శివాలయం చైర్మన్ ఆర్ఎస్ఎన్ మూర్తి, శాకా పట్టాభి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దొడ్డా బుజ్జి, కుసునూరి బాబులు, గుత్తుల వాసు, సర్కార్ బాషా, పున్నమరాజు వీర్రాజు, దాసరి నాగేంద్ర, దంగుడు బియ్యం సుబ్బారావు, పూడి వీరబ్రహ్మం, మైపాల వాసు, శిరంశెట్టి మూర్తి, పడాల సుబ్బారావు పాల్గొన్నారు

ఎన్నికల మార్గదర్శకాలపై అవగాహన అవసరం



శిక్షణలో మాట్లాడుతున్న జేసీ తేజ్ భరత్

రాజమహేంద్రవరం రూరల్: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి తరలింపు నుంచి రిసెప్షన్ కేంద్రాలకు చేరే వరకూ విధులను అత్యంత బాధ్యతతో నిర్వహించాలన్నారు. విధులపై సెక్టార్, పోలింగ్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది అవగాహన ఉండాలన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన అంశాలపై అవగాహన కల్పించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించి, సందేహాలను నివృత్తి చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి/ డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు, రూరల్ తహసీల్దార్ కె.అప్పారావు, కడియం తహసీల్దార్ వి.రమాదేవి పాల్గొన్నారు.

పన్నులు వెంటనే చెల్లించాలి



కమిషనర్ దినేష్ కుమార్‌కు చెక్కు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

రాజమహేంద్రవరం సిటీ: నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై వడ్డీ మాఫీ అవకాశం ఉందని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటి, ఖాళీస్థలం పన్నులు, నీటి చార్జీలను వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు కమిషనర్ కె.దినేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పృథ్వీ ఎడిఫైస్ లిమిటెడ్ సంస్థ 2023-24 సంవత్సరానికి చెల్లించాల్సిన పన్ను రూ.6.77 లక్షలను చెక్కు రూపంలో మంగళవారం కమిషనర్‌కు అందజేసింది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీ రమణ, రెవెన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేఏపీ మూర్తి, బిల్లు కలెక్టర్ గాంధీ, పరిపాలనా కార్యదర్శి వజ్రకాంతి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో జాబ్ ఫెస్ట్



జాబ్ ఫెస్ట్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామచంద్రరావు

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, ఏపీఎస్ఎస్‌డీసీ నోడల్ రిసోర్స్ సెంటర్, నిర్మాణ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జాబ్ ఫెస్ట్ 2024 నిర్వహించారు. కార్యక్రమానికి పది నోడల్ రిసోర్స్ సెంటర్ల నుంచి సుమారు 750 మంది విద్యార్థులు హాజరయ్యారు. బ్యాంకింగ్, లాజిస్టిక్స్, ఫార్మసీ, ఐటీ తదితర 24 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌కే రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు ఒక చేతిలో డిగ్రీ పట్టా, మరో చేతిలో ఉద్యోగ నియామక లెటర్‌తో కళాశాల నుంచి వెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జోన్ 1, 2 విభాగాల కళాశాల విద్యాశాఖ ఆర్‌జేడీసీసీ డాక్టర్ బి.శోభారాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ శ్రీధర్, జేకేసీ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, ఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ సీహెచ్ సంజీవ్, అకాడమిక్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.సంజీవ్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.శాస్త్రి పాల్గొన్నారు. ఈ జాబ్ ఫెస్ట్‌లో 269 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్టు ఎస్ఆర్‌సీ కో ఆర్డినేటర్ తెలిపారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

కడియం: జేగురుపాడులో సారా విక్రయిస్తున్న నిచ్చెనకోళ్ల వెంకటరమణను అరెస్టు చేసి, పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని కడియం ఇన్‌స్పెక్టర్ బి.తులసీధర్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై కృష్ణసాయి కేసు నమోదు చేసి, నిందితురాలిని రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరిచారన్నారు. ఇన్‌స్పెక్టర్ తులసీధర్ మాట్లాడుతూ కోడి పందాలు, పేకాట, సారా, మద్యం అమ్మకాలు, తయారీ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా నగరంలోని పలు మసీదుల్లో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు నియమ నిష్టలతో ఉపవాసం చేశారు. అనంతరం స్థానిక లాలా జీన్ లైన్ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. - రాజమహేంద్రవరం సిటీ

వందే భారత్ రైలుకు స్వాగతం

రాజమహేంద్రవరం సిటీ: ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం వందే భారత్ రైళ్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని రైల్వే జెడ్‌యూఆర్‌సీ సభ్యుడు, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జవ్వార్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో తెలుగు రాష్ట్రాల పరిధి ప్రారంభించిన వందే భారత్ రైలుకు రాజమహేంద్రవరం స్టేషన్‌లో స్వాగతం పలికారు. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వరకూ రాకపోకలు సాగిస్తుంది. కార్యక్రమంలో రైల్వే అధికారులు రవి కుమార్ సమ్మీ, రంగరాజన్, హారిక, పడాల నాగరాజు, లలిత్ జైన్, యానాపు ఏసు పాల్గొన్నారు.

518 మందికి వైద్యసేవలు

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్ సిటీ గ్రామ సచివాలయం -3 పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్యశిబిరంలో 518 మందికి వైద్యసేవలు అందించారు. వారిలో ఇద్దరిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి సిఫారసు చేశారు. ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, సచివాలయ కన్వీనర్లు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ జి.రోహిత, స్పెషలిస్టులు డాక్టర్ బి.జ్యోతి, డాక్టర్ వాణి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డి.సాంబయ్య వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.కృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బోర్ ఆపరేటర్ మృతి

రాజమహేంద్రవరం రూరల్: బోరు సామాన్లు తొలగిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి బోరు ఆపరేటర్ మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం పోలీస్ క్వార్టర్స్ వెనుక స్వరూప్ నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బొమ్మూరు రాజీవ్ కాలనీకి చెందిన తాటికొండ శ్రీను (32) బోరు ఆపరేటర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం స్వరూప్ నగర్‌లో బోరు పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం బోరు సామాన్లు తీస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి కింద పడిపోయాడు. వెంటనే అతడిని చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తాటికొండ శ్రీను సోదరుడు సింహాచలం ఫిర్యాదు మేరకు బొమ్మూరు ఎస్సై బి.శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి రూ.6,95,929 స్వాహా

రాజమహేంద్రవరం రూరల్: తనను మోసం చేసి రూ.6,95,929 స్వాహా చేశారని దివాన్ చెరువు గ్రామానికి చెందిన అడ్డాల మోతీకుమారి మంగళవారం రాత్రి బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మోతీకుమారి దివాన్ చెరువులో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటూ సాఫ్ట్‌వేర్ వర్క్ చేస్తుంది. గత నెల 27న ఒక వ్యక్తి ఫోన్ చేసి మనీలాండరింగ్, ఇల్లీగల్ డ్రగ్స్‌తరలింపు కేసు ఉందని, దానికి మోతీకుమారి ఆధార్ నంబర్ లింకై ఉందని నమ్మించాడు. ఇన్విస్టిగేషన్‌కు సహకరించాలని లేకపోతే పెద్ద కేసు అవుతుందని చెప్పాడు. విచారణ క్రమంలో ఐసీఐసీఐ పర్సనల్ ఖాతా నెంబర్ తీసుకున్నాడు. మోతీకుమారి ప్రమేయం లేకుండా ఆన్‌లైన్‌లో పర్సనల్ లోన్ అప్‌లై చేయించి, 4,95,881ను ఫోన్‌పే ద్వారా ఆమె అకౌంట్‌కు జమ చేయించాడు. అనంతరం ఆమె అకౌంట్ నుంచి రూ.6,95,929 కాజేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ ఎండీ ఉమర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

28న తపాలా డాక్, పెన్షన్ అదాలత్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం పోస్టల్ డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ ఉదయం 11 నుంచి 12 గంటల వరకూ రాజమహేంద్రవరం పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డివిజన్ స్థాయి డాక్ అదాలత్, పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ పి.కోమల్ కుమార్ మంగళవారం తెలిపారు. తపాలా శాఖకు సంబంధించిన రిజిస్టర్డ్ పోస్ట్, పార్సిల్, మనియార్డర్, తపాలా పొదుపు పథకాలు, తపాలా జీవిత బీమా తదితర సేవలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు. ఫిర్యాదుదారులు ఈ నెల 21వ తేదీలోపు రాజమహేంద్రవరం కార్యాలయానికి పోస్ట్ ద్వారా తమ సమస్యలు పంపించాలన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

కంబాలచెరువు: ఇటీవల మృతి చెందిన కానిస్టేబుల్ జయదేవ్ కుటుంబానికి సహచర పోలీస్ సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు. మొత్తం రూ.3 లక్షలను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా జయదేవ్ కుటుంబానికి అందించారు. 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ జయదేవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భార్య, కుమార్తె ఉన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు.

పేదల సొంతింటి కల సాకారం



కడియంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేస్తున్న రామకృష్ణ తులసి

కడియం: పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ది ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్‌పర్సన్ గిరజాల రామకృష్ణ తులసి అన్నారు. కడియంలోని స్థానిక గిరిజాల కృష్ణప్రసాద్ కల్యాణ మండపంలో 438 మందికి మంగళవారం జగనన్న కాలనీ ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ నిర్మిస్తున్నవి ఇళ్లు కాదు, ఊర్లు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, శివాలయం చైర్మన్ ఆర్ఎస్ఎన్ మూర్తి, శాకా పట్టాభి, హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు దొడ్డా బుజ్జి, కుసునూరి బాబులు, గుత్తుల వాసు, సర్కార్ భాష, పున్నమ రాజు వీర్రాజు, దాసరి నాగేంద్ర, దంగుడు బియ్యం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

కడియం: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు సౌత్‌జోన్ డీఎస్పీ అంబికా ప్రసాద్ అన్నారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ అంబికా ప్రసాద్ ఆధ్వర్యంలో కడియపులంక, బుర్రిలంక, పొట్టిలంక గ్రామాల్లో మంగళవారం సాయుధ బలగాలతో ఇన్‌స్పెక్టర్ తులసీధర్, ఎస్సై సాయికృష్ణ, సిబ్బంది కవాతు నిర్వహించారు. అంబికా ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజల్లో ధైర్యం నింపడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

లైసెన్సు ఫీజు మూడేళ్లకు మార్పు చేయండి



రౌతు సూర్యప్రకాశరావుకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ప్రకాశం నగర్: సర్వేయర్, సివిల్ ఇంజినీర్, స్ట్రక్చరల్ ఇంజినీర్లు చెల్లించే రెన్యువల్ ఫీజును మూడేళ్లకు ఒకసారి చెల్లించేలా మార్పు చేయాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం అసోసియేషన్ అధ్యక్షుడు వీఎల్ నరసింహారావుతో కలిసి రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ (రుడా) రౌతు సూర్యప్రకాశరావుకు ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు వి.కృష్ణంరాజు, కార్యదర్శి తీగల భాస్కర్, కోశాధికారి కె.ఆనంద్ బాబు పాల్గొన్నారు.

ప్రయాణికుడికి నగదు బ్యాగు అందజేత

కంబాలచెరువు: ప్రయాణంలో మర్చిపోయిన రూ.81 వేల నగదు ఉన్న బ్యాగును యజమానికి అప్పగించి టూటౌన్ పోలీసులు నిజాయితీ చాటుకున్నారు. కపిలేశ్వరపురానికి చెందిన ఎ.వెంకట రమణ కాశీ వెళ్లి తిరిగి వస్తూ మంగళవారం ఉదయం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో రైలు దిగాడు. స్వగ్రామానికి వెళ్లే హడావుడిలో తన రూ.81 వేల నగదు గల బ్యాగును స్టేషన్ బయట ప్రధాన గేటు వద్ద మరచి పోయి వెళ్లిపోయాడు. డ్యూటీలో భాగంగా రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన టూటౌన్ సీఐ వి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ ఎస్‌డీ వలీ ఆ బ్యాగును గమనించి ఆరా తీయగా అది స్థానికంగా ఎవరిదీ కాదని తెలిసింది. బ్యాగ్ తెరచి చూడగా నగదు కనబడింది. బ్యాగులోని ఆధార్ కార్డు ఆధారంగా యజమానిని గుర్తించారు. అతడిని స్టేషన్ పిలిపించి సీఐ చేతుల మీదుగా అప్పగించారు.